ప్రజాశక్తి

శుక్రవారం 28 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సీతారామరాజుకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

పిట్టలవానిపాలెం

ఎంపిపి పీఠం వైసిపికే..

సీతారామరాజుకు ధృవీకరణ పత్రం అందజేత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పిట్టలవానిపాలెం మండల పరిషత్ అధ్యక్షునిగా వైసిపి చెందిన దెందుకూరి సీతారామరాజు ఎన్నికయ్యారు. ఈ మండలంలో 11 మంది ఎంపిటిసి సభ్యులుండగా వారిలో పది మంది సభ్యులు ఎంపీపీగా సీతారామరాజుకు మద్దతు పలికారు. ఎన్నికల అధికారి విజయలక్ష్మి సీతారామరాజుకు ధృవీకరణ పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నూతన ఎంపిపి సీతారామరాజును అభినందించారు.

పర్చూరు మండలం, తిమ్మరాజుపాలెం గ్రామ పంచాయతీ ఆరో వార్డు సభ్యురాలు పాలపర్తి వాసంతి ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి.వెంకటరామయ్య తెలిపారు. భట్టిప్రోలు మండలం, పెదపులివర్రు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా గొర్రెపాటి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. చెరుకుపల్లి

▶ 2లో

టిడిపికి భంగపాటు..

- మార్కాపురం, త్రిపురాంతకం ఎంపీపీలు మళ్లీ వైసిపికే..
- పుల్లలచెరువు వైస్ ఎంపీపీ, వైపాలెం కోఆప్షన్ కూడా..
- పారని పాలకపక్ష నేతల వ్యూహాలు

ధృవీకరణ పత్రం అందుకుంటున్న ఎంపిపి బండి లక్ష్మీదేవి



ఆళ్ల సుబ్బమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

స్థానికసంస్థల ఉప ఎన్నికల్లో వైసిపి స్థానాలు తిరిగి ఆ పార్టీ ప్రతినిధులే దక్కించుకున్నారు. బలం లేకున్నా పోటీకి వచ్చి.. పాలక పక్షమైన తెలుగుదేశం నేతలు భంగపాటుకు గురయ్యారు. వారి వ్యూహాలు, ఎత్తులు పారలేదు. వైసిపి స్థానాలు తిరిగి ఆ పార్టీకే దక్కాయి. దీంతో ఉత్కంఠగా మొదలైన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. గతంలో అంటే ఈ ఎన్నికల సమయంలో పదవులు పంపకాల ఒప్పందాలు జరిగాయి. దాంట్లో భాగంగానే ఇప్పుడు కొన్ని చోట్ల వైసిపి ఎంపీపీలు రాజీనామా చేయగా తిరిగి ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే మార్కాపురం ఎంపీపీ రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ పార్టీ నుంచి ఎంపిక చేసిన బండి లక్ష్మీదేవి తిరిగి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ తెలుగు దేశం నుంచి ఒక్కరూ గెలవలేదు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఇక్కడే మకాం వేసి తమ పార్టీ నుంచి ఉన్న ఎంపీపీ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకున్నారు. ఇక రాజకీయమంతా త్రిపురాంతకంలోనే జరిగింది. ఇక్కడ 18 మంది ఎంపీటీసీలు వైసిపి నుంచి గెలిచారు. మొన్నటివరకూ ఉన్న ఎంపీపీ ఒప్పందం ప్రకారం రాజీనామా చేశారు. తిరిగి ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఇటీవల కొందరు వైసిపి సభ్యులు తెలుగుదేశం వైపు ఉన్నారు. ఇక్కడ సీనియర్ నేత ఆంజనేయరెడ్డిని తిరిగి ఎంపీపీ కాకుండా అడ్డుకునేందుకు తెలుగుదేశం నేతలు ప్రయత్నాలు చేశారు. ఆయనపై కేసులు పెట్టించారని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. ఎంపీటీసీగా ఉన్న ఆయన ప్రస్తుతం అరెస్టయి రిమాండులో ఉన్నారు. జైలులో ఉన్నందున ఆయన ఎంపీపీ కాలేకపోయారు. అయితే ఆయన సతీమణి ఆళ్ల సుబ్బమ్మను ఎంపీపీ అభ్యర్థిగా పార్టీ నుంచి ఎంపిక చేశారు. ఉత్కంఠగా సాగిన ఎన్నికలో వైసిపి అభ్యర్థి సుబ్బమ్మ ఎన్నికయ్యారు. పార్టీ నుంచి గెలిచిన కొందరు సభ్యులు తెలుగుదేశం వైపు చేరారు. వైసిపికి

▶ 2లో

ప్లాంట్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

శరవేగంగా బయోగ్యాస్ ప్లాంట్ పనులు

ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో పారిశ్రామిక అభివృద్ధి

మెయిన్ 6లో ▶

బాలల బాల్యాన్ని బంగారం చేయటమే లక్ష్యం

8లో ▶

చర్చి సెంటర్‌లో క్రైస్తవుల మానవహారం

ప్రవీణ్ పగడాల మృతిపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి

8లో ▶

ఒంగోలులో మానవహారం

ఔను..వాళ్లిద్దరూ కుమ్మక్కయ్యారు.!

- మార్కెట్ పాటలో అధికార, ప్రతిపక్షం మిలాఖత్..
- అధికారం అండగా చీరాల మున్సిపాలిటీకి రూ.50 లక్షల నష్టం.!

ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

అధికారం అండగా చీరాల పురపాలక సంఘానికి రూ.50 లక్షల నష్టం వాటిల్లింది. చీరాల పట్టణానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న చీరాల, నెహ్రూ కూరగాయల మార్కెట్‌లో పన్నుల వసూళ్లకు సంబంధించి జరిగిన వేలంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మిలాఖత్ చర్యల కారణంగా అతి తక్కువ మొత్తంతో పాటను ఖరారు చేసుకోవడంతో పురపాలక సంఘం ఆదాయానికి భారీగా గండి పడింది. మామూలుగా చీరాల మార్కెట్‌కు వేలం నిర్వహిస్తే రూ.కోటీ 20 లక్షల వరకు పలుకుతుందనే విషయం అందరికీ తెలిసిందే.. అయితే అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు కుమ్మక్కై ఈ వేలంపాటను రూ.70.57 లక్షలకు ఖరారు చేశారు.

చీరాల మార్కెట్ పాటల ఖరారు అంశం గత నెలలోనే పూర్తికావాల్సి ఉంది. గతంలో వైసిపిలో ఉండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపిలో చేరిన కౌన్సిలర్లు మార్కెట్ పాటలను చేజిక్కించుకునేందుకు పావులు కదిపారు. టిడిపిలో చేరిన వారిలో ఎవరికి మార్కెట్‌లను అప్పజెప్పాలన్న విషయమై అధికార పక్షంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో రెండు సార్లు పాటలు వాయిదా పడ్డాయి. గత సోమవారం మార్కెట్ పాటలకు మూడో సారి వేలం పెట్టగా అధికారపక్షం, ప్రతిపక్ష వైసిపి తరపున పలువురు వేలంకు సన్నద్ధమయ్యారు. ఈ సారి వేలంలో తగ్గేదేలే.! అంటూ.. ఎంతవరకు అయినా పాటకు వెళతామన్నారు. కానీ గతంలో వైసిపి నుంచి టిడిపిలో చేరిన కౌన్సిలర్ ఒకరు.. వైసిపిలోనే ఉంటూ అధికార పార్టీ నేతల

▶ 2లో

పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ జరపాలి

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

హైదరాబాదుకు చెందిన ప్రముఖ పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వెంటనే ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు విచారణ జరిపించాలని గురువారం గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట గిద్దలూరు పాస్టర్స్, క్రైస్తవ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ఐ భాస్కర్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ బ్రదర్ జగన్ పాల్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ సమాజం జీర్ణించుకోలేక పోతున్నదని, రాజమండ్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ మరణం పట్ల ప్రభుత్వాలు విచారణ జరిపించి ప్రవీణ్ కుటుం బానికి తగు న్యాయం చేయాలని, ఈ విషయమై సరైన న్యాయం జరగకపోతే అన్ని ప్రాంతాల క్రైస్తవ సహోదరులు, క్రైస్తవ సంఘాలు, నాయకులు సంఘటి తమై శాంతియుత ర్యాలీలు చేపడతామన్నారు. క్రైస్తవుల మీద జరుగుతున్న అన్యాయాలను, దాడులను ప్రభుత్వం అరికట్టాలని, భారత దేశంలో ఉన్న హిందూ, ముస్లిం, క్రైస్తవులు అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఐక్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డి అబ్రహాం, జి సామేలు, మనోజ్‌కుమార్, ప్రతాప్, మోజెస్, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: పాస్టర్ ప్రవీణ్ పగడాల ఇటీవల రాజమండ్రిలో ప్రమాదంలో అనుమానా స్పదంగా మృతి చెందడంపై సంతనూతల పాడులో మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి, సంతాపం తెలియజేసి ఆదరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఫాస్టర్ ప్రవీణ్ సేవకుడు, మంచి వక్త, ఆయన మృతిపై ప్రభుత్వం స్పందించి ఎంక్వైరీ చేసి వారి కుటుంబాన్ని ఆదుకో వాల్సిందిగా కార్యక్రమంలో పాల్గొన్న సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు కోరారు. పాస్టర్ ప్రవీణ్ మృతికి పలువురు పాస్టర్లు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ సంఘాల యూనియన్ అధ్యక్షులు టీ జాషువా, డి ప్రసాద్, వై యోహాన్, పాస్టర్స్ ఎన్ రవికుమార్, విలియమ్స్, జాన్‌బాబు, ఇజ్రాయిల్, తిమోతి తదితరులు పాల్గొన్నారు. సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు ఈ సందర్భంగా శాంతిభద్రతల ను పర్యవేక్షించారు.

గిద్దలూరులో వినతిపత్రం అందజేస్తున్న పాస్టర్లు, దళిత సంఘాల నాయకులు

సంతనూతలపాడులో పాస్టర్ ప్రవీణ్‌కు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న క్రైస్తవులు, ప్రజా సంఘాల నాయకులు

ఎంపిపి పీఠం వైసిపికే..

(మొదటిపేజీ తరువాయి)

మండలం, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా పెరుగు వెంకట శివనాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేపల్లె మండలం పేటేరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా కనికిచర్ల శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భట్టిప్రోలు మండల కోఆప్షన్ సభ్యునిగా వైసీపీకి చెందిన సయ్యద్ నబీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు.

ఔను.. వాళ్లిద్దరూ.. కుమ్మక్కయ్యారు.!

(మొదటిపేజీ తరువాయి)

మద్దతుతో స్థానికంగా లిక్కర్ వ్యాపారం చేస్తున్న మరో కౌన్సిలర్ తెరవెనుక మంత్రాంగం నడిపారు. అతి పెద్దదైన చీరాల మార్కెట్ పాట తమకు దక్కేలా.. తోపుడుబండ్ల నుంచి పన్నుల వసూలు పాట వైసిపి చెందిన కౌన్సిలర్‌కు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. అధికార పార్టీ ముఖ్యనేత ద్వారా మార్కెట్ పాట దక్కించుకునే ప్రయత్నం చేసిన మరొకరికి పేరాల మార్కెట్ పాట ఖరారు అయ్యేలా మాట్లాడుకున్నారు. మార్కెట్ పాటలో పాల్గొనేందుకు వచ్చిన ఒకరిద్దరికి రూ.లక్షల్లో నగదు చెల్లింపులు జరిపి వారిని అక్కడి నుంచి పంపేశారు. ఇక ఏకపక్షంగా మూడు వేలం పాటలు నిర్వహించారు. రూ.కోటీ 20 లక్షల వరకు వెళ్లే చీరాల మార్కెట్ పాటను రూ.70.57 లక్షలకు ఖరారు చేసుకున్నారు. దీంతో చీరాల పురపాలక సంఘానికి రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లయింది.

గతేడాది 9 నెలలకు చీరాల మార్కెట్‌కు వేలం జరపగా రూ.70.60 లక్షలకు పాట పాడారు. కానీ ప్రస్తుతం 12 నెలలకు పాట నిర్వహించగా మరింత తగ్గించి పాడటం గమనార్హం. మార్కెట్ పాటలను వైసిపి నుంచి టిడిపిలో చేరిన మరికొందరు కౌన్సిలర్లు కూడా ఆశించారు. వారు కూడా ఆర్థికంగా స్తోమత ఉన్నవారిని వెంటబెట్టుకొని వేలంలో పాల్గొనేందుకు వచ్చారు. కానీ వారిని తప్పుకోమని అధిష్టానం నుంచి సందేశం రావడంతో ఉసూరుమంటూ తప్పుకున్నారు. వారికేమీ ఆర్థిక ప్రయోజనం చేకూరలేదని తెలిసింది. టిడిపిలో 14 మంది కౌన్సిలర్లు ఉండగా వారిలో ఒకరికే వేలం పాట ద్వారా ఆదాయం రానుంది. ఇటు వైసిపిలో కూడా 14 మంది కౌన్సిలర్లు ఉండగా ఒకరికే వేలం పాట ద్వారా ఆదాయం వస్తుంది. అధికార పార్టీలోకి వెళితే ఏదైనా ఆర్థిక ప్రయోజనం ఉంటుందని ఆశించి వెళ్లిన కౌన్సిలర్లు అక్కడ వారు కోరుకున్న విధంగా మేలు ఏమీ జరగకపోవడంతో ఏమి చెయ్యాలో పాలుపోని స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటు వైసిపి కౌన్సిలర్లలో కూడా తమతో ఉన్న ఒక కౌన్సిలర్ ఇలా అధికార పార్టీతో మిలాఖత్ కావడంతో గమ్మున ఉండిపోయారు. కాగా మార్కెట్‌లో అధికారులు నిర్ణయించిన రుసుముల కన్నా అధికంగానే పాటదారులు పన్నుల వసూళ్లు జరుపుతారు. వేలం జరిగి రూ.కోటీ 20 లక్షలకు పాడినా పాటదారునికి ఏడాదిలో రూ.30 లక్షలు మిగులుతాయి. ఇప్పుడు రూ.70.57 లక్షలకే పాట పరిమితం కావడంతో మామూళ్లు రూ.20 లక్షలు పోను అధికార పార్టీ కౌన్సిలర్‌కు రూ.60 లక్షల మేర ఆదాయం రానుంది. ఇలాంటి మిలాఖత్ పనుల కారణంగా ప్రజలు కట్టే పన్నులు పురపాలక సంఘానికి చెందకుండా వ్యక్తులపరమవుతున్నాయి. పురపాలకులుగా ఉన్నవారు పట్టణాభివృద్ధి కోసం ఆదాయం వచ్చే వనరులను రక్షించాల్సి ఉంది. మార్కెట్ పాటల ద్వారా పురపాలక సంఘానికి మేలు జరిగేలా వారి చర్యలు ఉండాలి. కానీ ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న ఆలోచనల్లో అధికారం అండగా సాగిన మార్కెట్ పాటల్లో మిలాఖత్ చర్యల కారణంగా పట్టణాభివృద్ధికి తీరని నష్టం వాటిల్లనుంది.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మద్దిపాడు: వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ఆనంద్ మోహన్ అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ వైద్య పరీక్షల్లో హాస్టల్ వార్డెన్ రాఘవులు, ఏఎన్ఎం సుభాషిణి, హెల్త్ అసిస్టెంట్ సురేష్, హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, విద్యార్థులు ఉన్నారు.

పెయింట్ షాపులో అగ్ని ప్రమాదం

రూ.15 లక్షలకుపైగా ఆస్తి నష్టం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల ఓ పెయింట్ షాపులో గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈ అగ్ని ప్రమాదంలో రూ.15 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు యజమాని టి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. పెయింట్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద విషయాన్ని అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించడంతో సకాలంలో స్పందించారు. మంటలను అదుపులోకి తెచ్చారు. కొంత సామగ్రిని అక్కడ ఉన్న జనం మంటల్లో దగ్ధం కాకుండా బయటకు తీసుకొచ్చి కొంతమేర కాపాడగలిగారు. ఈ ప్రమాద నివారణలో పోలీసులు కూడా సహాయ సహకారాలు అందించారు.

టిడిపికి భంగపాటు..

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకంగా ఓటేశారు. అయినా ఇక్కడ వీరికి బలం చాలలేదు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ దగ్గరుండీ సభ్యులను కాపాడుకుని ఎన్నికలో నెగ్గారు. ఎన్ని కుట్రలు, కుయుక్తులు చేసినా ప్రజాస్వామ్యమే గెలిచిందని ఎమ్మెల్యే చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. వ్యూహ ప్రతివ్యూహాలు వాడివేడిగా నడిచినా తిరిగి ఎంపీపీ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగానే తీసుకున్నారు. వ్యూహ ప్రతివ్యూహాలతో తిరిగి వారి స్థానాలను నిలబెట్టుకున్నారు. ప్రలోభాలు పనిచేయలేదు. ఇక వైపాలెం మండల పరిషత్ కోఆప్షన్ కూడా వైసిపికే దక్కింది. పుల్లలచెరువు వైస్ ఎంపీపీ కూడా తిరిగి వైసిపికే దక్కింది. కొన్ని పంచాయతీల ఉప సర్పంచులకు ఉప ఎన్నికలు జరిగాయి. ఇక్కడ పార్టీలపరంగా గుర్తులు లేనందున ఎవరు ఎంపికయ్యారన్నదీ స్పష్టత లేదు. పార్టీపరంగా జరిగిన ఉప ఎన్నికలు పూర్తిగా వైసిపికే దక్కాయి. అధికార బలంతో లాగేయాలని ప్రయత్నించిన పాలకపక్షం ప్రయత్నాలు ఫలించలేదు. ఈ పరిణామాలు ఆ పార్టీ నేతలను భంగపాటుకు గురిచేశాయని చెప్పక తప్పదు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 16 of 2024

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali .... Disputant
and
Mr. CH.Narayana Rao and Others ..... Opponents

OPPONENT -1
Mr. Ch.Narayana Rao,
S/o Bagavanta Rao,
Prop: M/s V.B.R.Marine, D No. 10-14-40,
Block No.14, Nadendla vari Street,
Repalle Po & Mdl., Guntur Dist,
OPPONENT - 6
Mr. P.Rama Rao, S/o Nagabhshanam,
Prop: V.S.Engineering Suppliers,,
D.No.5-426, G.M.R.Complex,
North bypass road, Ongole Po & Mdl.,
Prakasam Dist,

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.4,12,154.00 for notice of you that you are hereby required to appear before the Deputy Registrar of Chits, Guntur on 08-04-2025 at 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.
(By order of the Deputy Registrar of Chits)
BMS D PRASAD
ADVOCATE, TENALI.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.361/2024

కెనరా బ్యాంకు, కర్నూల్ రోడ్ బ్రాంచ్, ఒంగోలు
.... వాది
వర్సెస్
చుండి సుదర్శన్ రావు, ప్రొ.శ్రీ సంస్కృతి ఇంటీరియో అండ్ డెవలపర్స్ ...... ప్రతివాది.

To
చుండి సుదర్శన్ రావు, తండ్రి: నాగేశ్వరరావు,
ప్రొ. శ్రీ సంస్కృతి ఇంటీరియో అండ్ డెవలపర్స్,
వయస్సు 36 సం., వ్యాపారం,
డోర్ నెంబర్: 5-14/1, రామాలయం దగ్గర,
రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా,

వాది దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం మీపై పై నంబరున దావా చేయగా నోటీసు నిమిత్తం తేది: 09-04-2025 ఉదయం గం.10:30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును..

// కోర్టు వారి అనుమతితో //

ఒంగోలు,
తేది: 27-03-2025 ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్లూరి వసుంధర,
అడ్వొకేట్స్
సీతారాంపురం ఒంగోలు
సెల్ నెంబర్9490952792

పాస్‌పోర్టు పోయినది

మార్కాపురం మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి శివారెడ్డి, తండ్రి: పెద్ద వెంకటరెడ్డినకు చెందిన పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం:టి7027972. ఈ నెల 25-03-2025న జిరాక్స్ తీయించేందుకు మార్కాపురం వస్తుండగా మార్గ మధ్యలోని కొండేపల్లి గ్రామ సమీపంలో జారి పోయినది. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికినా తమకు అందజేయలగరు.

పెద్దిరెడ్డి శివారెడ్డి,
సెల్: 6303597182.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
IP No : 29/2024

Between
మేకల శ్రీనివాసరెడ్డి
మేకల శ్రీదేవి .....పిటిషనర్స్
మరియు
వాకా హైమావతి అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్

To
R4) గుడిపాటి శ్రీనివాసరావు
S/o వెంకట దాసు, వయస్సు 44 సంవత్సరాలు
హిందూ, బిజినెస్,Door No : 181/4
దిబ్బల రోడ్డు, సత్యనారాయణపురం,
ప్రస్తుతం ఎన్ అగ్రహారం, ఒంగోలు మండలం,
ప్రకాశం జిల్లా

పై కేసులో 4వ రెస్పాండెంట్‌కు కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ నోటీసు చేరటలేదు అందువలన కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయవలసినదిగా ఆర్డర్ వేసియున్నారు కావున 4వ రెస్పాండెంట్ తేది : 11-04-2025న ఉదయం గం 10.30 నిమిషాలకు పై కోర్టు నందు పై కేసులో స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేని యెడల మీపరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు ఇట్లు
తేది: 27-03-2025 **ఆర్.కేశవరావు,**
అడ్వకేట్
రాజా పానగల్ రోడ్డు, ఒంగోలు
సెల్ : 9247412283

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.225/2024

బ్యాంకు అఫ్ బరోడా, M.S.M.E.బ్రాంచ్ ఒంగోలు
... వాది
వర్సెస్
వినుకొండ జయ లక్ష్మి మరియు ఇతరులు.
...ప్రతివాదులు.

To
D1): వినుకొండ జయలక్ష్మి,
భర్త: వెంకట సుబ్బారావు,
వయస్సు 33 సం., వ్యాపారం
R/o డోర్ నెంబర్ :39-38, పోతురాజు గండి,
అద్దంకి నార్త్ 523201.
D2): వినుకొండ వెంకట సుబ్బారావు,
తండ్రి: వీరాంజనేయులు, వయస్సు 43 సం.,
వ్యాపారం, R/o డోర్ నెంబర్: 14-121,
పోతురాజు గండి, అద్దంకి నార్త్ 523201.

వాది దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం మీపై పై నెంబరున దావా చేయగా నోటీసు నిమిత్తం తేది: 09-04-2025ఉదయం గం.10:30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

ఒంగోలు
తేది: 27-03-2025 ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్లూరి వసుంధర,
అడ్వొకేట్స్
సీతారాంపురం ఒంగోలు
సెల్ నెంబర్9490952792

వెంకటరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి- పంగులూరు : జానపద కళను నేటి తరానికి నేర్పించడం మన వారసత్వ సంస్కృతిని భావితరాలకు అందించడమేనని కోలాటం మాస్టారు వెంకట్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో పూరేరమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు కోలాటం ప్రదర్శించారు. గ్రంధి మారుతి బాబు విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కమిటీ అధ్యక్షుడు శివయ్య, కోలాటం నేర్పిన గురువు వెంకటరెడ్డి ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వెంకట సుబ్బయ్య, గడ్డం నాగేశ్వరరావు, గుంటుపల్లి కష్ణమూర్తి ,పెద్ద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

బస్సు సర్వీస్‌ను రద్దు చేయొద్దు

ప్రజాశక్తి-మేదరమెట్ల

పమిడిపాడు నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు సర్వీసును రద్దు చేయవద్దని గ్రామస్తులు కోరుతున్నారు. ఇరుగుపొరుగు గ్రామాల నుంచి హైదరాబాదు వెళ్లేవారు. విద్యార్థులు ,ఉద్యోగం చేసే యువకులు తమ బంధువుల వద్దకు వెళ్లేందుకు ఈ బస్సు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ బస్సులో రావినూతల ,దైవాలరావు,పమిడిపాడు, రాచపూడి, కనకాల వారి పాలెం, మాలంపట్టు వారి పాలెం,ప్ర సంగలపాడు గ్రామాలకు చెందిన ప్రయాణికులుహైదరాబాద్‌కు వెళ్లి వస్తుంటారు. అయితే టిక్కెట్ ఆన్‌లైన్ రిజర్వేషన్ చేసుకున్న తరువాత ప్రయాణికులు బయలుదేరిన పిమ్మట బస్సు రద్దు చేశారు. టిక్కెట్‌కు సంబంధించిన నగదును ప్రయాణికులు అకౌంట్‌లో వేస్తామని డిపో నుంచి సమచారం వచ్చింది. ఈ విషయమై అద్దంకి డిపో మేనేజర్‌ను సంప్రదించగా ఎక్కువ మంది ఉంటేనే బస్సు సర్వీస్ తిరుగుతుందని తెలిపారు. అధికారులు స్పందించి బస్సు ప్రతి రోజూ రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి -రేపల్లె : ఖైదీలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. రేపల్లె సబ్ జైల్లో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. తొలుత న్యాయమూర్తి సబ్ జైలును సందర్శించారు. ఖైదీల గదులు, భోజన సౌకర్యాలు వసతులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపకారాగారం పరిసరాలను పరిశీలించారు. ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ార్యక్రమంలో సబ్ జైల్ అధికారి వెంకటేశ్వరరావు, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు : తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ స్కూల్ కరస్పాండెంట్ వెంకట్రావు తెలిపారు. ఆవర తరగతి విద్యార్థిని మత్తి లక్ష్మి ప్రవస్తి, 9వ తరగతి విద్యార్థిని బొంత మోహన్ కష్ణ సాయి నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫణి పార్థ సారథి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న అవినాష్

అవినాష్‌కు ధ్రువీకరణ పత్రం అందజేత

ప్రజాశక్తి- బాపట్ల

బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కంచర్ల అవినాష్ ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి ఒకే ఒక నామినేషన్ దాఖలు కావడంతో కంచర్ల అవినాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కంచర్ల అవినాష్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల నిర్వహకులు అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్‌ను పలువురు న్యాయవాదులు సన్మానించారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - రేపల్లె

నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటి యుసి నాయకులు పి. నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పారిశుధ్య కార్మికుల పట్ల వివక్షత చూపుతూ వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. శానిటరీ సెక్రటరీలు కూడా మహిళా కార్మికులను ప్రలోభాలకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. మహిళా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనారోగ్య కారణం చేత విధులకు హాజరు కాని కార్మికుల నుంచి మస్టర్ సమయంలో మామూళ్లు వసూలు చేస్తున్నట్లు విమర్శించారు. శానిటరీ సెక్రటరీలుగా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర, మహేష్, రమాదేవి, కన్నా సాంబశివరావుపై విచారణ జరిపించాలని కోరారు. అనంతరం కమిషనర్ సాంబశివరావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, శివశంకర్, దుర్గా వేణు, పోతురాజు, రాజేశ్వరి, దుర్గారావు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - వేటపాలెం

ఆశ్రమ పాఠశాలలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ఎస్‌సి కమీషన్ చైర్మన్ డివిజి.శంకర రావు తెలిపారు. వేటపాలెం మండల ప్రజా పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలోని ఎస్‌సి బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం సందర్శించారు ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలల సిబ్బంది పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. క్యాడర్ స్టంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. డైనింగ్ హాళ్లను ఆధుని కరించాలన్నారు. తీసుకెళ్లారు ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకొని వెళ్తానని తెలిపారు పదో తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. తొలుత చైర్మన్‌కు తహశీల్దారు పార్వతి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జెవి. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి- ఇంకొల్లు

వినతి పత్రం అందజేస్తున్న రైతులు

ప్రభుత్వం నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని కోరుతూ కొనికి సచివాలయ కార్యదర్శికి పొగాకు రైతులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఇటీవల ఇంకొల్లులో పొగాకు రైతుల సదస్సు జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆసదస్సులో గురువారం ఈనెల 30 వరకూ సచివాలయ కార్యదర్శులకు అర్జీలు ఇవ్వాలని, ధర్నా చేపట్టాలని తీర్మానించారు. అందులో మండల రైతు సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శికి వినతి పత్రం అందేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్. భాను ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది జిపిఐ,ఐటిసి, డెక్కన్ కంపెనీలు పొగాకును అత్యధిక ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది పొగాకు సాగుకు ప్రోత్సాహించినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయలేదని తెలిపారు. రైతులు ఎకరానికి దాదాపు లక్షన్నర రూపాయలు పెట్టుబడి పెట్టి పొగాకు పంటను పండించినట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు చేయని కారణంగా ఒక్క రూపాయి కూడా రైతుల చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, రమేష్, యాకోబు, ఏసయ్య కుమార్, కొనికి, నల్ల తోటివారి పాలెం, కట్ట వారి పాలెంకు చెందిన రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఉన్నతి రుణాల చెక్కు అందజేత

ప్రజాశకి- వేమూరు



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎస్‌సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో 13 మంది లబ్ధిదారులకు రూ. 23 లక్షల చెక్కును వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మంజూరైన ఉన్నతి రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రుణాలతో కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఆదాయ వనరులను మెరుగుపరుచుకునేందుకు మహిళలు కషి చేయాన్నారు. నియోజకవర్గంలో 13 మందికిఉన్నతి రుణాలు మంజూరు కావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తూనుగుంట్ల సాయిబాబా, గొట్టిపాటి భాను గంగాధర్, సర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య

.ప్రజాశక్తి -పంగులూరు : పెద్దలు మందలించారని మనస్తాపనతో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని నేల బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన పంగులూరు మండలం బూదవాడ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బూదవాడ గ్రామానికి చెందిన వల్లేరు ప్రవల్లిక(16) ఇటీవల ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసింది.తల్లిదండ్రులు పొగాకు పని కోసం వలస వెళ్లారు. ప్రవల్లిక గ్రామంలోనే ఉన్న పెద్దమ్మ రమాదేవి దగ్గర ఉంటుంది. ప్రవల్లిక సెల్ ఫోన్ లో వేరే వ్యక్తితో మాట్లాడటం గమనించిన పెద్దలు మందలించారు. దీంతో ఆమె బుధవారం మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదు. విషయం తెలిసిన తల్లిదండ్రులు పొగాకు పని దగ్గర నుండి వచ్చి రేణింగవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రవల్లిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టడా బూదవాడ లోని ఓ నేల బావిలో ఆమె మృతదేహం పడి ఉంది. రేణింగవరం ఎస్‌ఐ వినోద్ బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం దుకాణంలో చోరీ

ప్రజాశక్తి-అద్దంకి : గుర్తుతెలియని వ్యక్తులు మద్యం దుకాణం పైకప్పు రేకులను పగులగొట్టి రూ.20 వేల నగదు, మరో రూ.20 వేల విలువైన మద్యం సీసాలను అహరించారు. ఈ ఘటన అద్దంకి భవానీ సెంటర్ కూడలి సమీపంలో ఊర్వశి వైన్స్ దుఖాణంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మద్యం దుకాణం పైకప్పుగా ఏర్పాటు చేసిన రేకులను పగులగొట్టారు. అనంతరం దుకాణంలోకి దూరి రూ.20 వేల నగదు, రూ.20 వేల విలువైన మద్యం బాటిళ్లను అపహరించారు. దుకాణం నిర్వాహకులు గురువారం ఉదయం దుకాణం తీయగా పైకప్పు రేకులు పగులగొట్టి ఉన్నాయి. అనుమానంతో గల్లా పెట్టెలో పరీక్షించగా అందులోని నగదు కనిపించలేదు. అదేవిధంగా రూ.20 వేల విలువైన మద్యం బాటిళ్లు కనిపించలేదు. చోరీ గురించి సమాచారం అందుకున్న సిఐ సుబ్బరాజు తన సిబ్బందితో వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - నగరం : మండల పరిధిలోని సిరిపూడి గ్రామ శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ బండ్ల భార్గవ్ తెలిపిన వివరాల ప్రకారం.. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు మూడు ట్రాక్టర్లను అదుపులో తీసుకొని స్టేషన్‌ను తరలించారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం తహశీల్దారు నాంచారయ్యకు రిపోర్ట్ పంపారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తేచట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

అంగన్‌వాడీ హెల్పర్ మృతి

ప్రజాశక్తి - నగరం : రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నగరం మండలం ధూళిపూడి సెక్టార్‌పరిధి లోని పెద్దవరం అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్ పనిచేస్తున్న తురిమెళ్ళ అంకమ్మ (55) అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ సందర్శించి పూలమాలు వేసి నివాళు లరించారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు నాయకుడు కె.రమేష్,అంగన్‌వాడీ హెల్పర్ జీవని తదితరులు ఉన్నారు.

దడ పుట్టిస్తున్న దోమలు

- వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె పట్టణంలో దోమలు దడపుట్టిస్తున్నాయి. సాయంత్రం అయితే ఇంటా, బయట ఎక్కడ నిలబడినా దోమలు పీక్కు తింటున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా దోమలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఎవరి నోటా విన్నా దోమలు దోమలు బాబోయ్ అంటున్నారు. దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో ఈగల గుంపు మాదిరిగానే పురవీధుల్లో దోమలు దండయాత్ర చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలు మండుతున్న దోమల బెడద ఉధతంగా ఉందనిప్రజలు వాపోతున్నారు. దోమల కారణంగా వ్యాధుల బారీన పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఈ పాటికే అనేక మంది జ్వరాల బారీన పడినట్లు తెలిపారు. ప్రజారోగ్యం గురించి పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ వార్డులో చూసిన దోమ కాటుతో ప్రజలు జ్వరాల బారీన పడుతున్నారు. గతంలో పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు డ్రైనేజీలలో మురుగును తొలగించే వారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేసేవారు. ప్రస్తుత పాలకులు వచ్చినప్పటినుంచి ఫాగింగ్ చేయలేదు. దీంతో దోమలు అభివద్ధి చెందాయి. మరో ప్రక్క చేపలు, రొయ్యలు, పీతల వ్యాపారులు ప్రధాన రోడ్లపైనే ప్రాసెస్ చేసి వేస్ట్ వాటర్ ను డ్రైనేజీలల్లోకి వదలుతున్నారు. మురుగునీరు దోమలకు ఆవాసాలుగా మారాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నియంత్రణకు చర్యలు తీసుకుని ప్రజారోగ్యాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వెంకట శివనాగేశ్వరరావు

తుమ్మలపాలెం ఉపసర్పంచిగా వెంకట శివనాగేశ్వరరావు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి మండలం తుమ్మలపాలెం ఉప సర్పంచ్‌గా పెరుగు వెంకట శివ నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెంకట శివ నాగేశ్వరరావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఒఇపిఆర్‌డి, రేపల్లె డిఎల్‌పిఒ శ్రీనివాసన్ ప్రకటించారు. ఈ మేరకు శివనాగేశ్వరావుకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఉప సర్పంచిగా ఎన్నికైన వెంకట శివ నాగేశ్వరరావును గ్రామ సర్పంచి, అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వాసంతి

ఉప సర్పంచిగా వాసంతి

ప్రజాశక్తి -పర్చూరు

మండల పరిధిలోని తిమ్మరాజుపాలెం గ్రామపంచాయతీ ఉపసర్పంచి ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల అధికారిగా పర్చూరు ఎంఇఒ-2 వెంకటరామయ్య వ్యవహరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు తిమ్మరాజుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఉపసర్పంచి ఎన్నిక కోసం ఎన్నికల అధికారి పి. వెంకటరామయ్య అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తిమ్మరాజుపాలెం గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యురాలు పాలపర్తి వాసంతి ఉప సర్పంచి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆరుగురు వార్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వాసతికి నియామక పత్రం అందజేశారు .ఈకార్యక్రమంలో సిఐ వెంకటరావు , పర్చూరు ఎస్ఐ మాల్యాద్రి , పోలీస్ సిబ్బంది, ఇఒపిఆర్‌డి కె. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉపసర్పంచిగా ఎన్నికైన వాసంతిని సర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధికారులు తదితరులు అభినందించారు.

'భూసార' పత్రాలు అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటల సాగులో రైతులు ఎరువులను వినియోగించాలని ఎఒ కొర్రపాటి వెంకటకష్ణ తెలిపారు. మండల పరిధిలోని బొమ్మనంపాడులో రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్షల పత్రాలు అందజేశారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. భూసార పరీక్షల వలన సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చునని తెలిపారు. భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాలు జింక్, బోరాన్, కాల్షియం, ఇనుము ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చని తెలిపారు. అందుకు అనుగుణంగా ఎరువులను వినియోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఆజాద్, వ్యవసాయ విస్తరణాధికారి కోటేశ్వరరావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాలను అభివృద్ధి చేస్తా

- రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్
- చీరాల ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

ప్రజాశక్తి -చీరాల

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, అత్యాధునిక వైద్య పరికరాలను, క్రిటికల్ కేర్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తెలిపారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలను కూటమి నేతలతో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రూ. 23.75 కోట్లతో చీరాల వైద్యశాలకు క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైద్యం పరంగా చీరాలలోని సమస్యలను వైద్యమంత్రి సత్య కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారు వెంటనే స్పందించి చీరాలకు 50 పడకల ఐసియు యూనిట్ మంజూరు చేసినట్లు తెలిపారు.వాస్తవానికి వైద్య కళాశాలల్లో, జిల్లా కేంద్రాల్లో ఉండాల్సిన 50 పడకల ఐసియు యూనిట్ చీరాలలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రాణాంతక సమయాలలో రోగులకు ఈ యూనిట్ అత్యంత ప్రయోజనం కరంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ సుభాషిని, హాస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు వలివేటి మురళీకష్ణ, బండారుపల్లి హేమంత్ కుమార్, లక్కాకుల లక్ష్మి, చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న సీతారామరాజు

టిడిపి కంచుకోటను బద్దలు కొట్టిన వైసిపి

ప్రజాశక్తి - కర్లపాలెం

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండల పరిషత్ అధ్యక్ష పదవికి గురువారం ఎన్నికలు నిర్వహించారు. దెందుకూరి సీతారామరాజును ఎంపిపిగా 11 మంది ఎంపిటిసిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైసిపి మండల అధ్యక్షుడు సీతారామరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో వైసిపిలో కొత్త ఆశలు తిరిగి చిగురించాయి. పిట్టలవానిపాలెం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సొంత గ్రామం. ఇక్కడ టిడిపి కంచుకోటపై వైసిసి జెండా ఎగుర వేసింది. దీంతో వైసిసి,నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కలిగింది. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఎంపిపిగా ఎన్నికైన దెందుకూరి సీతారామరాజుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సీతారామరాజుకు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ , ఎంపిడిఒ సత్యనారాయణ, ఇఒఆర్‌డి ఎలీషా బాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - కర్లపాలెం : మండల పరిధిలోని దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన నలమోలు అర్జునరావు ఇల్లు మంగళవారం సంభవించిన అన్ని ప్రమాదంలో కాలి బూడిద అయ్యింది. ఇంటిలోని సామగ్రి మొత్తం అగ్నికి అహుతి అయ్యాయి. అర్జునరావు కుటుంబ సభ్యులు ఒంటిమీద దుస్తులతో మిగిలారు. బాధిత కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్‌ర, గౌరవాధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు నందిపాటి శ్రీరాం సునీల్, ఎం.బాలాజీ, వి .శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్ పాల్గొన్నారు.

సమయం లేక.. సబ్సిడీ రాక..

- గ్యాస్ లబ్ధిదారుల ఆవేదన
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- అద్దంకి

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్ల సంబంధించిన సబ్సిడీ రావడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ గురించి గ్యాస్ కంపెనీ నిర్వాహకులను అడిగితే తమకు సంబంధం లేదని చెబుతున్నారని వాపోతున్నారు. గ్యాస్ సబ్సిడీ గురించి ఎవరినీ అడగాలో కూడా తెలియడం లేదని వాపోతున్నారు. తొలి విడత సబ్సిడీ పొందేందుకు ఈనెల 31తో గడువు ముగుస్తుందని, ఇప్పటి వరకూ కొద్ది మందికి మాత్రమే సబ్సిడీకి సంబంధించిన నగదు జమ అయినట్లు తెలిపారు. మిగిలిన వారికి జమ కాలేదని వాపోతున్నారు. ఎందుకు జమ కాలేదో అర్థం కావడం లేదని వాపోతున్నారు. మరో మూడు రోజుల్లో తొలి విడత సబ్సిడీకి గడువు ముగియనుందని, దాంతో తాము సబ్సిడీ కోల్పోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సబ్సిడీ కోసం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలు, పౌరసంబంధాల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ సమస్య గురించి ఇటీవల మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు గరటయ్య కాలనీ మహిళలు చెబుతున్నారు. నాలుగు నెలలుగా గ్యాస్ సబ్సిడీ జమ కాలేదని మహిళలు పెదవి విరుస్తున్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

పర్యావరణ అనుమతులపై

ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని ఆర్‌ఎల్‌పురం పంచాయతీ పరిధిలోని ఏపిఎండిసి భూములలో సర్వేనెంబర్ 55/3 సిలో గ్రానైట్ తవ్వకాలకు పర్యావరణ అనుమతులపై గురువారం ప్రజాభిప్రాయాలను సేకరణ జరిగింది. రామతీర్థంలోని వీటీసీ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఎన్విరాన్‌మెంట్ అధికారి రాఘవరెడ్డి, తహశీల్దార్ బ్రహ్మయ్య పాల్గొని ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ఏపీఎండిసి భూములలో సర్వే నెంబర్ 55/3 సిలో 14.17 హెక్టార్లలో 71.35 క్యూబిక్ మీటర్ల ఉత్పత్తి జరిగే విధంగా అభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సందర్భంగా గ్రానైట్ తవ్వకాలు జరుగుతున్న రామతీర్థం, ఆర్‌ఎల్‌పురం ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఒంగోలు నుంచి మర్రిచెట్లపాలెం వరకు ఫోర్ వేస్ రోడ్డు వేయాలని, రామతీర్థం సెంటర్లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రానైట్ తవ్వకాలపై ఎలాంటి అభ్యంతరాలూ నమోదు కాలేదు. కార్యక్రమంలో చీమకుర్తి, ఆర్‌ఎల్‌పురానికి చెందిన ప్రముఖులు పమిడి వెంకటరావు, ఎర్రగుంట్ల చంద్రశేఖర్, పి.గంగయ్య, మలినేని వెంకటేశ్వర్లు, మలినేని శ్రీను, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై

100 శాతం వడ్డీ రాయితీ ఇవ్వాలి

- రెండు నెలలు గడువు పెంచాలి - సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కార్పొరేషన్ విధించిన ఆస్తి పన్నులపై నూరు శాతం వడ్డీ రాయితీ ఇవ్వాలని, పన్నులు చెల్లించేందుకు రెండు నెలలు గడువు పెంచాలని సిపిఎం డిమాండ్ చేసింది. పెంచిన ఆస్తి పన్ను తగ్గించాలని, ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఉపసంహరించాలని కోరుతూ గురువారం నాడు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నాయకులు తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసరావు, బివి రావులతో కలిసి ఒంగోలు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ కొండయ్యకు మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్చి నెలాఖరు లోపు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని, మార్చి 31 లోపు చెల్లించేవారికి వారికి 50 శాతం వడ్డీ రాయితీ మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 46 విడుదల చేసిందని, కేవలం ఐదు రోజులు వ్యవధిలో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. బకాయిలపై 24 శాతం వడ్డీ విధించడం తీవ్ర అన్యాయమని, ఏ జాతీయ బ్యాంకు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ కూడా రుణాల మీద ఇంత పెద్ద ఎత్తున వడ్డీ వసూలు చేయడం లేదని విమర్శించారు. ఆస్తి పన్నులపై చక్ర వడ్డీలు విధించటం అప్రజాస్వామికమని ఆరోపించారు. ఏప్రిల్ 2025 నుండి ఆస్తి పన్నుల పెంపుదలను నిలిపివేయాలని, ఆస్తి పన్నుకు నిర్దేశించిన జీవో 198ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మున్సిపల్ సవరణ చట్టం 44/ 2020ని తెచ్చిందని, దీని అమలు కోసం 2020 లో జీవో నెంబర్ 198 తెచ్చినట్లు గుర్తు చేశారు. అప్పటి వరకు అద్దె విలువలపై ఆస్తి పన్ను మదింపు చేసే విధానాన్ని మార్చుతూ ఆస్తి క్యాపిటల్ విలువపై ఆస్తి పన్నులు మదింపు చేసే విధానాన్ని ఈ సవరణ చట్టం ద్వారా ప్రవేశపెట్టినట్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నుండి 0.25 శాతం అదనపు అప్పు అనుమతి పొందడం కోసం ఈ చట్టసవరణ చేయటం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. జీవో నెంబర్ 198 ప్రకారం ఆస్తి పన్ను ఏటా 15 శాతం చొప్పున పెంచుతున్నారని, చట్టం ప్రవేశపెట్టిన నాటి నుంచి పెంచితే ఆస్తిపన్నులు 100 శాతం పెరిగినట్లు పేర్కొన్నారు. ప్రజలకు పెను భారమైన ఆస్తిపన్ను జీవోను రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

అసిస్టెంట్ కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న సిపిఎం నేతలు

గ్రామాల్లో రక్షిత మంచినీరు అందించండి

కలెక్టర్‌కు సర్పంచుల సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవిలో గ్రామాలలోని రక్షిత మంచినీటి పథకాల నుండి సురక్షిత మంచినీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి కోరారు. గురువారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి కోట్లాది రూపాయలు విడుదల చేస్తుందని వాటివినియోగంలో అధికారులు చిత్తశుద్ధి లోపించిందన్నారు. తక్షణమే తగిన చర్యలు తీసుకొని పశ్చిమ ప్రాంత ప్రజల దాహార్తి తీర్చాలని, ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో పంచాయతీలలోని పెండింగ్ బిల్లులపై సహకరించని కార్యదర్శి, ఇంజనీరింగ్ అధికారులతో పాటు పలు సమస్యలపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌తో సమావేశం కానున్నట్లు తెలిపారు. సమావేశంలో సర్పంచుల సంఘం నాయకులు మోహనరావు, ప్రసాద్, నాగయ్య, సాంబశివరావు, సత్యనారాయణ, బాబూరావు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లకు నిధులు విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రకేసరి యూనివర్శిటీకి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 58 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లకు ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు గురువారం నిధులను విడుదల చేశారు. యూనివర్శిటీ పరిధిలో మొత్తం 224 కళాశాలల ఉండగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా గతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి బదిలీ కాబడిన 58 యూనిట్లకు మాత్రమే నిధులు మంజూరు అయ్యాయి. ఒక్కో యూనిట్ కు రూ. 19,000 చొప్పున మొత్తం రూ. 11,02,000 మంజూరు కాగా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యూనివర్శిటీ గుర్తింపుతో ఉన్న కళాశాలల్లో ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు గల కళాశాలల ఖాతాలకు నేరుగా జమ చేశారు. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ మిగిలిన నిధులు ఏప్రిల్ నెలాఖరు నాటికి విడుదల అవుతాయని ఆయన అన్నారు.

ఒంగోలులో ఇఫ్తార్ విందులో మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి

- డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గుంటూరు రోడ్ లోని పాటిబండ్ల గోపాల స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలిసి మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ చిన ఓబులేసు , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పార్థసారథి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఈడీ ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సిఇఒ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక

బాపట్ల జిల్లా: స్థానిక కాపు కళ్యాణ మండపంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ రోషన్ జమీర్ భాష, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, బాపట్ల తాసిల్దార్ సలీమా పాల్గొన్నారు.

బాపట్లలో ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

క్లాపేటలో నక్ష సర్వే పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని క్లాపేట సచివాలయం పరిధిలో జరుగుతున్న నక్ష సర్వే కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చేపట్టిన ఈ నక్ష సర్వేలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 10 యుఎల్‌బిలు మాత్రమే ఉన్నాయని, ఈ సర్వే ద్వారా అర్బన్ ప్రాపర్టీస్ అని డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేను 45 రోజులలో పూర్తి చేసేందుకు మన ఒంగోలు నగరంలో 42 టీమ్స్‌ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సర్వే చేయడం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటుందన్నారు. అలాగే సరిహద్దు గొడవలు లేకుండా ఉంటాయని తెలిపారు. నిర్దేశిత గడువు లోపల సర్వే పూర్తి చేసిన యుఎల్‌బిలకు కేంద్ర ప్రభుత్వం మూడు విడతలుగా రూ.30 కోట్ల రూపాయలు ఇన్సెంటివ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిపిఒ బాబూరావు, టీపీఎస్ శివప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నక్ష సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

మమ్మల్నే మేస్త్రీ మోసం చేశాడు..

నాగన్నపాలెం పొగాకు రైతులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పచ్చాకు పనిచేయించుకొని కూలి డబ్బులు ఎగేశారని తమపై కూలీలు ఫిర్యాదు చేశారని, తాము ఎవరినీ మోసగించలేదని, మేస్త్రీనే తమను మోసగించి రాత్రికి రాత్రి కూలీలతో ఉడాయించాడని మద్దిపాడు మండలం, నాగన్నపాలెంకు చెందిన రైతులు కాకర్ల వెంకటసురేష్‌బాబు, అడ్డాల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. వారి కథనం మేరకు బాపట్ల జిల్లా అద్దంకి మండలం చెరువుకొమ్ముపాలెంకు చెందిన గాలి పునరుద్ధనరావు గత సంవత్సరం ఫిబ్రవరి 22న తమతో పొగాకు కొట్టడం, అల్లిక, బ్యారెన్ కాలుపు పనికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఆకు పూర్తయ్యేంతవరకు జతకు రూ.2.69 లక్షలు చెల్లించే రీతిలో ఒప్పందం కుదుర్చుకున్నారని పేర్కొన్నారు. అయితే ఒప్పందం మేరకు ఆకు అయిపోయింతవరకు పనిచేయకుండా కేవలం ఎనిమిది వరుసలు కొట్టి రాత్రి రాత్రి కూలీలతో సహా ఉడాయించారని ఆరోపించారు. మిగిలిన పనిని వేరొకరి చేత అదనపు కూలి ఇచ్చి చేయించుకోవలసి వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా మధ్యంతరంగా పనులు ఎగవేసి రైతు అడ్డాల సుబ్బారావును మానసిక వేధింపులకు గురిచేయడంతో జనవరి రెండో తారీఖున ఆయన మతి చెందినట్లు ఆరోపించారు. అర్ధాంతరంగా పనిమాని వేయటం, 21 రోజులు పాటు పనికి నాగాలు పెట్టడం వల్ల ఆకు ఎండిపోయి రూ.పది లక్షల నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు. ఈ అంశం పై మార్చి 19న మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు విచారించి తమకు సరైన న్యాయం చేయాలని కోరారు.

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న నీలం నాగేంద్రరావు

ఎస్‌సి, ఎస్‌టి సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించండి..

కలెక్టర్‌ను కోరిన దళిత నేత నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి కులాల ప్రజల సమస్యల పరిష్కారానికి సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు కోరారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలసిన నాగేంద్రరావు దళిత సమస్యలపై మాట్లాడారు. గతంలో ఎస్‌సి, ఎస్‌టి సంఘాలతో కలెక్టర్లు సమావేశం జరిపి, సమస్యలు తెలుసుకునే వారన్నారు. 2020 తర్వాత ఇలాంటి సమావేశమే జరగలేదన్నారు. ఏప్రిల్ నెల దగ్గర పడుతున్నా, అంబేద్కర్, పూలే, జగజీవన్ జయంతి వేడుకల ఏర్పాట్లపై చర్చించేందుకు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. తహశీల్దార్లు ప్రతినెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఒకరో ఇద్దరో తహసిల్దార్లు మాత్రమే సివిల్ రైట్స్ డే జరుపుతున్నారని కలెక్టర్ దృష్టికి నాగేంద్రరావు తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ ఈ వారంలోనే అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ పూలే జయంతి వేడుకల ఏర్పాట్లపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కసుకుర్తి ఆగమన రాజు ఉన్నారు.

ఆలకూరపాడు 'ఉప సర్పంచి' ఏకగ్రీవం

ప్రజాశక్తి-టంగుటూరు

యరమాల చిరంజీవి

మండలంలోని ఆలకూరపాడు ఉప సర్పంచిగా యరమాల చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో 12 వార్డులు ఉండగా 11 మంది సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. యరమాల చిరంజీవి ఉప సర్పంచిగా పోటీ చేయగా 10మంది సభ్యులు చేతులెత్తి బలపరచారు. దీంతో ఉప సర్పంచి ఎన్నిక ఏకగ్రీవమైంది. టంగుటూరు ఈఓపిఆర్‌డి కెవి రామసుబ్బారావు స్టేజ్-2 ఎన్నిక నిర్వహణ అధికారిగా వ్యవహరించారు. శింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, టంగుటూరు ఎస్‌ఐ నాగమల్లీశ్వరరావు తన సిబ్బందితో శాంతి బద్రతలు పర్యవేక్షించారు.

ముస్లిం పెద్దలుతో ఉపాధ్యాయులు

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - శింగరాయకొండ

మండలంలోని పాకల గ్రామ మసీదు నందు పెద్దలు, ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్ సాహెబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు బింగినపల్లి పాఠశాల ఉపాధ్యాయులు కేశవరపు జాలిరెడ్డి, బీసాబత్తిన శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో షేక్ నాయబ్ రసూల్, షేక్ మస్తాన్‌వలి, షేక్ కరీంబాషా, మట్టికుంట మహేశ్వర రావు, నామా చంద్రశేఖర్, కూను శ్రీధర్‌బాబు, ఉమ్మడి శెట్టి చంద్రశేఖర్, ప్రేమల బాబురావు, యాకసిరి శ్రీనివాసరావు, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ముస్తాబైన వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం

ఉగాది రోజు జాళ్లపాలెం తిరునాళ్ల

ప్రజాశక్తి -కొండపి

ప్రతి ఏటా ఉగాది పండుగ రోజు ఆనవాయితీగా జాళ్లపాలెం గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల వైభవంగా జరుగనున్నాయి. ఈ నెల 30న ఆదివారం ఉగాది పండుగ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన తిరునాళ్లలో పెద్దదిగా చెప్పుకోచ్చు. ఈ తిరునాళ్లకు జిల్లా నుంచే కాకుండా ఆంధ్ర రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అనేక మంది భక్తులు వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటుంటారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా 4 నుంచి 7 విద్యుత్ ప్రభలు ఉంటాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. తిరునాళ్లలో ప్రత్యేక ఆకర్షనగా పిల్లలు ఆడుకునేందుకు జెయింట్ వీలు, రైలు బండి తదితర వాటిని ఏర్పాటు చేశారు. రోడ్డుకి ఇరు వైపులా చిన్నచిన్న దుఖాణాలు ఏర్పాటు చేస్తారు. తిరునాళ్లకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకోని కందుకూరు, ఒంగోలు, పొదిలి డిపోల నుంచి ఆర్టీసి యాజమాన్యం 100 ప్రత్యేక బస్సులను జాళ్లపాలెంకు నడుపుతున్నారు. ఒంగోలు నుంచి సంతనూతలపాడు మీదుగా, ఒంగోలు నుంచి టంగుటూరు మీదుగా, కందుకూరు నుంచి విక్కిరాలపేట మీదుగా, కందుకూరు నుంచి టంగుటూరు మీదుగా, పొదిలి, కనిగిరి నుంచి బస్సులు జాళ్లపాలెంకు నడుపుతున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగరాయకొండ సిఐ లక్ష్మణ్ ఆద్వర్యంలో స్థానిక పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని కాకతీయ కమ్మ సంఘం, డాకా పిచ్చిరెడ్డి తదితరులు అన్నదానం నిర్వహిస్తుంటారు. స్వచ్ఛందంగా యువకులు చలివేంద్రం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- స్వచ్ఛ ఆంధ్ర ట్రాక్టర్ల పంపిణీ సందర్భంగా మంత్రి స్వామి

ప్రజాశక్తి-కొండపి

ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్న మంత్రి స్వామి

పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. నియోజక వర్గంలోని ఆరు మండలాల పరిధిలోని 18 పంచాయతీలకు మంజూరు చేసిన ట్రాక్టర్లను స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో గురువారం ప్రారంభించారు. సంబంధిత గ్రామ పంచాయతీలకు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వేల జనాభా కలిగిన పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా తొలి విడతలో రాష్ట్రంలో రూ.55.44 కోట్లతో 903 ట్రాక్టర్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రకాశం జిల్లాకు 120 ట్రాక్టర్‌లను రూ.7.36కోట్లతో కేటాయించగా నియోజక వర్గానికి రూ.1.10 కోట్లతో 18 ట్రాక్టర్లను కొనుగోలు చేసి కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద పంచాయతీలకు డ్రెయిన్ క్లీనర్స్ కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని తీసుకురావడానికి ఉగాది రోజు పి 4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డిపిఒ వెంకటనాయుడు, అదికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

టంగుటూరు : మండలం జమ్ములపాలెం గ్రామానికి మంజూరు చేసిన ట్రాక్టర్ వద్ద కొబ్బ కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ట్రాక్టర్‌ను టిడిపి నాయకులు మక్కెన వెంకటరావుకు మంత్రి స్వామి తాళం అందజే శారు. ఆయన వెంట జమ్ములపాలెం గ్రామ కార్యదర్శి దారా వెంకటరావు పాల్గొన్నారు. ఎం నిడమలూరు గ్రామానికి మంజూరు చేసిన ట్రాక్టర్‌ను టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావుకు మంత్రి స్వామి ట్రాక్టర్ తాళం అందించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి కెవి రామసుబ్బారావు, పంచాయితీ కార్యదర్శి సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

మండెల్లో మగ్గిన పొగాకునే తేవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు వేలంలో పాల్గొన్న ఆర్‌ఎం లక్ష్మణరావు

మండెల్లో మగ్గిన పొగాకునే బేళ్ళు కట్టుకొని పొగాకు వేలం కేంద్రానికి తీసుకు రావాలని రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు తెలిపారు. పొగాకు బోర్డు వైస్ చైర్మెన్ బొడ్డపాటి బ్రహ్మయ్య వేలం ప్రక్రియను పరిశీలించారు. వేలం కేద్రానికి చిరికూరపాడు గ్రామ రైతులు 285 బేళ్ళు అమ్మకానికి తీసుకు వచ్చారు. అందులో 260 బేళ్ల కొనుగోలు చేయగా వివిధ కారణాలతో 41 బేళ్ళను తిరస్కరించారు. అత్యధిక ధర పొగాకు కిలో రూ.280, అత్యల్ప ధర రూ.250, సరాసరి ధర రూ.270.20 పలికింది.

కొండపి : పొగాకు వేలం కేంద్రంలో కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతులు అడ్డుకొని గురువారం కొనుగోళ్ల నిలిపివేశారు. వేలం కేంద్రానికి కామేపల్లి, అనకర్లపూడి గ్రామాలకు చెందిన రైతులు 429 పొగాకు బేళ్లను అమ్మకానికి ఉంచారు. రోజులాగే వేలం ప్రారంబించి 80 బేళు కొనుగోళ్లు చేశారు. అప్పటికి బుదవారం ధర రూ.250 కంటే గురువారం రూ.240తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. వెంటే రైతులు గమనించి వేలాన్ని అడ్డుకొని నిలిపేశారు. కనీస మద్దతు ధర ఇచ్చే వరకు వేలం నిర్వహించనీయమని రైతులు ఎదరు తిరగడంతో వేలం నిలిచిపోయింది. దీంతో వేలం నిర్వహణాదికారి ంపెనీ ప్రతినిదులు చర్చలు జరిపారు. రైతులతో వేలం నిర్వహణాదికారి మాట్లాడి అనుకూలమైన రేటు వేయించేందుకు కంపెనీల ప్రతినిదులతో మాట్లాడడం జరిగిందని, రైతులు సహకరిస్తే తిరిగి వేలం నిర్వహిస్తానని కోరారు. రైతులు కనీసం కిలో రూ.250 తగ్గకుండా ఉంటే వేలం నిర్వహించాలని కోరారు. వేలం అదికారి తిరిగి వేలాన్ని ప్రారంబించి కొనుగోళ్లను ఎదావిదిగా కొనసాగించారు. వేలం కేంద్రానికి 429 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 381 బేళ్లను కొనుగోలు చేయగా మిగిలిన 48 బేళ్ల వివిద కారణాలతో తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.280, అత్యల్ప ధర కిలో రూ.240, సరాసరి ధర కిలో రూ.267.73 పలికిందని వేలం నిర్వహణాదికారి తెలిపారు. వేలంలో 15 కంపెనీలు పాల్గొన్నాయి.

ఐదు ప్రాధాన్యాతలతో 'ఉపాధి'

ప్రజాశక్తి - దొనకొండ

మాట్లాడుతున్న జిల్లా డ్వామా పీడీ జోసఫ్‌ఖకుమార్

జాతీయ ఉపాధి హామీ చట్టంలో రానున్న 15 రోజుల్లో పంచ ప్రాధాన్యాతలే ధ్యేయంగా పనులు నిర్వహిస్తున్నట్లు డ్వామా ప్రాజెక్టు జిల్లా డైరెక్టర్ జోసఫ్‌కుమార్ వెల్లడించారు. స్థానిక ఉపాధిహామీ పథకం కార్యాలయంకు గురువారం విచ్చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాబోయే మూడు నెలల్లో జిల్లాలోని అన్నీ గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాల దాహర్తి తీర్చేందుకు 1470 పశువుల నీటి తొట్టిల నిర్మాణాలు, రైతుల వ్యవసాయ పొలాల్లో వర్షపునీటిని ఒడిసిపట్టేలా సేధ్యపు నీటి కుంటల నిర్మాణాలు, చెరువులు, కుంటలు, వాగులు, వంకల్లో ఫీడర్ ఛానల్ నందు చివరి ఆయకట్టు పొలాలకు నీరు చేరుకునేలా పూడికతీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆదాంషఫీ, ఎపిడి నిర్మలాదేవి, ఎపిఒ దేవయ్య పాల్గొన్నారు.

నూతన కౌలు చట్టాన్ని అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వినతి పత్రం అందజేస్తున్న రైతు నాయకులు

నూతన కౌలు చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ఎఒ ప్రసన్న రంగలక్ష్మికి ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం గురువారం అందజేశారు. కౌలు రైతు సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడుతున్నట్లు ఎపి కౌలు రైతు సంఘం నాయకులు పివి కొండయ్య తెలిపారు. కౌలు రైతులకు సున్నా వడ్డీ రుణాలు ఇవ్వాలని, పంట నష్టం అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కె కోటేశ్వరరావు, వి శ్రీనివాస్‌రెడ్డి, కడెం ఆంజనేయులు, బి నాగయ్య పాల్గొన్నారు.



పెరిదేపి ఉపసర్పంచ్‌గా ఎంపికైనా గంటినపల్లి మాచర్ల

పెరిదేపి ఉపసర్పంచ్‌గా 'మాచర్ల'

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పెరిదేపి ఉపసర్పంచ్‌గా గంటినపల్లి మాచర్ల ఎంపికయ్యారని స్టెజ్2 ఎలక్షన్ అధికారి అంజలిదేవి తెలిపారు. పంచాయితీలో 10 మంది వార్డు సభ్యులు ఉన్నారు. వీరిలో 10 వార్డు సభ్యులు కలిసి పంచాయితీ కార్యాలయంలో ఎలక్షన్ నిర్వహించగా ఒక సభ్యుడు మాచర్లను ప్రతిపాదించగా మరో సభ్యుడు బలపరిచారు. అనంతరం మిగిలిన సభ్యుల అందరూ మాచర్లను ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఎలక్షన్ అధికారి అంజలిదేవి చే ధ్రువీకరణ అందుకున్నారు.

ప్రారంబిస్తున్న మాజి ఎంఎంసి చైర్మన్ జి రామయ్యచౌదరి

వెన్నూరులో ఆధార్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని వెన్నూరు గ్రామంలో సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణి, గొర్రెపాటి రామయ్య చౌదరి స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను గురువారం ప్రారంబించారు. ఆధార్ సంబంధిత సేవలు అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాయని సర్పంచ్ తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - సిఎస్ పురం

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇంజనీర్ పాండియన్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామానికి సమీపంలోని తిరుమల కొండపై వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి క్షేత్రంలో ప్లాస్టిక్ కప్పుల నిషేధం కొరకు జినుగువారిపల్లి గ్రామానికి చెందిన పత్తి జయమ్మ ప్లాస్టిక్ రహిత కప్పులను అందజేశారు. ప్లాస్టిక్ కప్పులు వాడకుండా భక్తులందరికీ దొన్నాలులో ప్రసాదం పంచి పెట్టాలని, నాలుగు బస్తాల దొన్నాలు అనగా ప్లాస్టిక్ రహిత కప్పులను స్వామివారి సేవకులు రామ్మూర్తికి అందజేశారు. ఆవుల వెంకట్‌నారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ

ప్రజాశక్తి-కొండపి

అంగన్వాడి కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగే లాగ విధులు నిర్వర్తించాలని సీడీపీఒ మాధవి లత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మర్రిపూడి మండలం అంగన్వాడి కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ తొలి రోజు శిక్షణ ప్రారంభించారు. ఆధార్ శిలా నవచేతన పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్యక్రమాలను వివరించారు. మూడు నుండి ఆరేళ్ల లోపు పిల్లలకు ఆట ఆధారిత అభ్యాసన ద్వారా శిక్షణ ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు బి సుచరిత కుమారి, కె రమాదేవి పాల్గొన్నారు.

రంజాన్‌కు ముస్తాబైన ఈద్గా

ప్రజాశక్తి - దొనకొండ

నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీంలు ఈనెల 31న రంజాన్ వేడుకలు జరుపుకునేందుకు సిద్దమవుతున్నారు. ఈ నేపధ్యంలో స్థానిక ఈద్గాను దొనకొండకు చెందిన ఎన్‌ఎపిలో విధులు నిర్వహిస్తున్న షేక్ మహమ్మద్ హనీఫ్ తన స్వంత నిధులతో ఈద్గాకు మరమ్మత్తులు చేపట్టి ప్రత్యేకంగా ముస్తాబు చేయించారు. ముస్లీంలకు ఈద్గా వద్ద సౌకర్యవంతంగా ఏర్పాటు చేయించిన హనీఫ్‌ను అభినందించారు.

ఆర్‌టిసి ఉద్యోగులకు ఉద్యోగోన్నతి కల్పించాలి

ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్ రావు

ప్రజాశక్తి- బాపట్ల

ఆరేళ్లగా పెండింగులో ఉన్న ఆర్‌టిసి ఉద్యోగుల ఉద్యోగోన్నతికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్ రావు కోరారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో ఎపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పసుపులేటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దామోదరరావు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించి బకాయిలు చెల్లించాలన్నారు. 12వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులకు 11వ పిఆర్‌సికి సంబందించిన బకాయిలు, డిఎ బకాయిలు, సరండర్ లీవుకు సంబంధించిన నగదును చెల్లించాలన్నారు. పదోన్నతులు కల్పించకపోతే ఏప్రిల్ మొదటి వారంలో ఉద్యమం బాట పట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇ యు జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూకొంత అధికారులు సిబ్బంది పట్ల అవలంబిస్తున్న విధానాలు, చీరాల డిపోమేనేజర్ అవలంబిస్తున్న మొండి వైఖరి పట్ల జిల్లా డిపిటిఒ కు మెమోరాండం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. తొలుత కొత్త ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నుంచి పాత బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇయు నెల్లూరు జోన్ జోనల్ అధ్యక్షుడు వాకా రమేష్, ఎపి జెఎసి అమరావతి బాపట్ల జిల్లా చైర్మన్ సురేష్,ఇయు జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావు, ఎపిజెఎసి అమరావతి ఉమెన్ కమిటీ చైర్‌పర్సన్ పి.రజని, జోనల్ నాయకులు ఆర్.జాన్సీ, కెఎస్‌వి.ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు బి.సుజాత, ఎం.వెంకటేశ్వరి, బాపట్ల, రేపల్లె, చీరాల ,అద్దంకి డిపోల అధ్యక్ష,కార్యదర్శులు,గ్యారేజ్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామోదర రావు

సయ్యద్ నబితో ఎంపిటిసిలు, వైసిపి నాయకులు

మండల కో ఆప్షన్ సభ్యుడిగా నబి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు మండల కోఆప్షన్ సభ్యుడిగా సయ్యద్ నబి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. తొలుత ఇద్దరు వైసిపి మద్దతుదారులు నామినేషన్ దాఖలు చేశారు. చివరకూ సిరాజుద్దీన్ నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో సయ్యద్ నబీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వేణుగోపాల్ తెలిపారు. నబీకి ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కూటమి తరుపున ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాక పోవడంతో వైసిపి అభ్యర్థి నబి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, ఎంపిపి, ఎంపిటిసి సభ్యులకు, వైసిపి నాయకులు, కార్యకర్తలకు , అభిమానులకు ఈ సందర్భంగా నబి ధన్యవాదాలు తెలిపారు. మండల కోఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైనసయ్యద్ నబీకి ఎంపిపి డి.వి.లలిత కుమారి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు ,పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

పెద్దపులివర్రు ఉప సర్పంచిగా గొర్రెపాటి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల పరిధిలోని పెద పులివర్రు గ్రామ పంచాయితీ ఉప సర్పంచిగా గొర్రెపాటి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. తెలుగుదేశంకు చెందిన శ్రీనివాసరావు గత పంచాయతీ ఎన్నికల సమయంలో ఉప సర్పంచి ఎన్నికయ్యారు. ఇప్పటి వరకూ ఉపసర్పంచిగా పనిచేశారు. అప్పటి సమీకరణాల దష్ట్యా ఉప సర్పంచి ఇద్దరికి చోరో రెండున్నర సంవత్సరాలు చొప్పున కేటాయించారు. ఈ క్రమంలో పడక శ్రీనివాసరావు పదవీకాలం పూర్తి కావడంతో ఆయన రాజీనామా చేశారు. ఒప్పందం ప్రకారం గొర్రెపాటికి ఉప సర్పంచి అప్పగించకపోవడంతో ఎన్నికలు అనివార్య మయ్యాయి. అధికార పార్టీకి చెందిన పాలకవర్గ సభ్యులు అధిక శాత ఉండటంతో తిరిగి శ్రీనివాసరావునే ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి శ్రీనివాసరావుకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

ధ్రువీకరణ పత్రం చూపుతున్న గొర్రెపాటి

పోక్సో చట్టంపై ఉపాధ్యాయులకు అవగాహన

ప్రజాశక్తి-చీమకుర్తి

బాలికల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని చీమకుర్తి సిఐ ఎం.సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రధానోపాధ్యాయుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పాఠశాలల్లో బాలికలకు రక్షణ కల్పించే విధంగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి ఫోన్ ద్వారానైనా తీసుకురావాలని కోరారు. ఎంఈఓలు డివిఎల్ నరసింహారావు, కె.శివాజీ పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్లు టిఎల్ కాంతారావు, రాంబాబు, రంగారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ సుబ్బారావు

29, 30 తేదీల్లో ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 29, 30 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ నెల 29న ఉదయం 10.30 గంటలకు ఒంగోలు టి.డి.పి. కార్యాలయంలో జరిగే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ నెల 30న ఉదయం 10 గంటలకు ఒంగోలులో ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొంటారు.

జనసేనలో చేరిన పివి.రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పూర్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివి రెడ్డి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో జన సేన పార్టీలో చేరారు. పివి రెడ్డికి కండువా కప్పి బాలినేని శ్రీనివాస రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్రం పాల్గొన్నారు.

పివి.రెడ్డిని జనసేనలోకి ఆహ్వానిస్తున్న బాలినేని

వైసిపి రాష్ట్ర మేధో వేదిక ప్రధాన కార్యదర్శిగా అంజిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధో వేదిక ప్రధాన కార్యదర్శిగా ఒంగోలు నగరానికి చెందిన రొండా అంజిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి గురువారం నియామక ప్రకటన వెలువడింది. దీంతో అంజిరెడ్డికి పార్టీ శ్రేణులు, మిత్ర బృందం అభినందనలు తెలియజేశారు.

అంజిరెడ్డి

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -బాపట్ల

స్థానిక జిబిసి రోడ్‌లోని సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఏర్పాటు చలివేంద్రాన్ని ఆ పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో విలియం బూత్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్యామ్ లివింగ్ స్టన్, జెట్టి జోసెఫ్, మద్దిబోయిన తాతయ్య, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, బోయిన సూరిబాబు, కాంద్రు శరత్ కుమార్ ,మొర్ల చిన వెంకటేశ్వరరావు, కొమ్మన బోయిన ఫణింద్ర కుమార్ పాల్గొన్నారు.

గ్రైండర్ బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో శ్రీరంగ నాయకులు బుక్స్ అండ్ ఫాన్సీ స్టోర్ అధినేత బుల్లిబాబు, విశ్రాంత ఉపాధ్యాయుడు వారణాసి రఘురామశర్మ సౌజన్యంతో సింగరకొండ వద్ద నున్న అంబేద్కర్ గురుకుల బాలికల ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కాలేజీకి రూ.18 వేల విలువైన గ్రైండర్‌ను గురువారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దుర్గా గాయత్రి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, తాళ్లూరి బాబురావు, పువ్వాడ రామకోటేశ్వరావు, జాగర్లమూడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మి, చదలవాడ గహలక్ష్మి, కొల్లి సురేంద్ర,తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రైండర్‌ను అందజేస్తున్న దాతలు

విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేత

ప్రజాశక్తి- అద్దంకి

స్థానిక నంబూవారి పాలెం ఎంపిపి స్కూల్‌లో గురువారం వాటర్ బెల్ కార్యక్ర మాన్ని నర్విహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇండియా ఎంపవర్మెంట్ అండ్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఉచితంగా వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఎంఇఒ సుధాకరరావు చేతుల మీదుగా విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఇఆర్‌డి స్వచ్ఛంద సేవా ప్రెసిడెంట్ బత్తుల కిరణ్ చంద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ బాటిళ్లు అందజేస్తున్న దాతలు

విద్యార్థులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి- చీరాల : చీరాల మండలం తోటవారిపాలెం గ్రామ పంచాయతీలోని వీరయ్య నగర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకుకార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు నాదెండ్ల కోటేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి జ్యోతి, వెల్ఫేర్ కార్యదర్శి మారుతి నారాయణ, మహిళా కానిస్టేబుల్ రేణుక, గడ్డం సుబ్బారావు ,గుత్తి శ్రీనివాసరావు, సలగల యెహోషువ, తోట కోటేశ్వరమ్మ, ప్రతాప్ ,హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు, భూలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

బీచ్ అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి బాపట్ల

బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధికి చేసిన కషి ఫలించినట్లు బాపట్ల ఎమ్మెల్యే వేగిశన నరేంద్ర వర్మ తెలిపారు. తాను తొలిసారి అసెంబ్లీలో 9 నిమిషాలు మాట్లాడి సూర్యలంకపై సానుకూల స్పందన వచ్చే విధంగా ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి సఫలీకతమైనట్లు తెలిపారు. సూర్యలంక సముద్ర తీరాని కి రూ.97 కోట్లు నిధులు మంజూరయ్యేలా చేసిన తొలి ప్రయత్నం లోనే తన సంకల్పాన్ని సాధించినట్లు తెలిపారు. సూర్యలంకకు నిధులు మంజూరు చేయటం తనకెంతో సంతోషం కలిగించిందని నరేంద్ర వర్మ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరపున ఆయన హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. చీరాల ఓడరేవు నుంచి బాపట్ల సూర్యలంక తీరాన్ని కలుపుతూ రహదారి ఆవశ్యకతను తెలియజేస్తూ తాను చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి స్వామి

అంగన్‌వాడీలకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం ప్రభుత్వ పాఠశాలలో టంగుటూరు మండలానికి చెందిన అంగన్వాడీ వర్కర్స్‌కు పోషన్‌బీ పథకంపై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణను మంత్రి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, ఇతర జనాభాలో గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లల పోషణ స్థితి మెరుగుదలకు అదనపు పౌష్టికాహారం అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యను అందిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన గ్రోత్ మిషన్స్‌తో సరైన బరువులు, కొలతలు చూసి పిల్లల పరిస్థితిని అంగన్‌వాడీ వర్కర్స్ తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. కార్యక్రమంలో టంగుటూరు ఎంపిడిఓ దేవసేన కుమారి, సిడిపిఓ మల్లీశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు అభినందనలు

ప్రజాశక్తి-మార్టూరు

శాసనమండలి సభ్యు లుగా ఎన్నికైన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి ఎమ్మెల్సీ రవిచంద్రకు ఎమ్మెల్యే ఏలూరి పుష్పగుచ్చం అందించి.. శాలువాతో సత్కరించారు.



కమిషనర్‌కు చెక్కు అందజేస్తున్న హోటల్ యాజమాన్యం

రూ.69 లక్షల పన్నులు వసూలు

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో ఆస్తి పన్ను, నీటి పన్ను..ఇతర పన్నులు మొత్తం గురువారం ఒక్క రోజే రూ.69,75,372 వసూలు చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా గురువారం నెల్లూరు బస్టాండ్ దగ్గర్లో గల హెూటల్ సరోవర్, రాజధాని లాడ్జి, కోలాస్ హెూటల్ యాజమాన్యం వారు, వారి పన్ను బకాయిలు మొత్తం చెక్కుల రూపేణా కమిషనర్‌కు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు 50 శాతం రాయితీ సదుపాయాన్ని ఉపయోగించుకొని.. వెంటనే చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకరశెట్టి శ్రీనివాసులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు నాగార్జునరెడ్డి, శంకర్, సునీల్, సాయి, సాయి రాఘవ, కిషోర్ పాల్గొన్నారు.

అనుకుందే జరిగింది..

- 'ఎంపిపి'గా ఎన్నికైన 'బండి లక్ష్మీదేవి'
- అభినందించిన మాజీ ఎమ్మెల్యే 'అన్నా'

బండి లక్ష్మీదేవిని అభినందిస్తున్న ఎమ్మెల్యే అన్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం ఎంపిపి ఎన్నికలో ముందుగా అనుకున్నదే జరిగింది. ఎంపిపిగా బండి లక్ష్మీదేవి క్రిష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మార్కాపురం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలిగా మొన్నటివరకు కొనసాగిన పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి రాజీనామాతో ఎంపిపి పదవికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

మార్కాపురం మండలంలోని మొత్తం 15 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. అందులో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన 13 స్థానాలు వైసిపికి చెందినవే. రాష్ట్ర వ్యాప్తంగా ఉప ఎన్నికలు జరుగుతున్న వేళ మార్కాపురం ఎంపిపి స్థానానికి గురువారం ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా కె.శ్రీనివాసరెడ్డి వ్యవహరించారు. ఎంపిపి పదవి రేసులో తిప్పాయపాలెం ఎంపిటిసి బండి లక్ష్మీదేవి క్రిష్ణారెడ్డి మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఆమె అభ్యర్థిత్వాన్ని అందరు ఎంపిటిసి సభ్యులు ఆమోదించారు. దీంతో ఎంపిపి ఎన్నిక ఏకగ్రీవమైంది. అనంతరం ఎంపిపిగా నియామకపత్రాన్ని ఎన్నికల అధికారి శ్రీనివాసరెడ్డితోపాటు ఎంపిటిసి శ్రీనివాసులు కలిసి బండి లక్ష్మీదేవికి అందజేశారు. గురువారం జరిగిన ఎన్నికలో ఆ ఒప్పందం ప్రకారం అందరు ఎంపిటిసి సభ్యులు బండి లక్ష్మీదేవి ఎంపిపిగా ఏకగ్రీవంగా అయ్యేందుకు సహకరించారు. మార్కాపురం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా ఎన్నికైన బండి లక్ష్మీదేవి క్రిష్ణారెడ్డిని మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అభినందించారు. ఎంపిపిగా ఎన్నికైన బండి లక్ష్మీదేవి క్రిష్ణారెడ్డిలను పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు అభినందించారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

ఆసక్తికరంగా త్రిపురాంతకం ఎంపిపి ఎన్నిక

- అనూహ్యంగా పీఠం వైసీపీ కైవశం
- ఎంపిపిగా ఆళ్ల సుబ్బమ్మకు ధృవీకరణ పత్రం

విజయం సాధించిన ఆళ్ల సుబ్బమ్మ టీం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ సంచలన విజయం సృష్టించింది. వైసిపి రెబల్ అభ్యర్థి చల్లా జ్యోతిని ఎంపిపి పీఠం వరిస్తుందని అందరూ ముందుగా భావించారు. కానీ చివరి నిమిషంలో అనూహ్య పరిణామాల మధ్య ఆళ్ల సుబ్బమ్మకు ఎంపిపి పదవి వరించడం ఆసక్తికర పరిణామంగా మారింది. మొదటిగా చల్లా జ్యోతి తొమ్మిది మంది ఎంపిటీసీ సభ్యులతో ఎంపీడీఓ కార్యాలయంలోనికి ప్రవేశించారు. ఆళ్ల సుబ్బమ్మ కేవలం ఏడు మంది ఎంపిటిసి సభ్యులతో ఎంపీడీఓ కార్యాలయంలోకి అడుగు పెట్టారు. అరగంట వ్యవధిలో బల ప్రదర్శన జరిగింది. లోపల జరిగిన అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఆళ్ల సుబ్బమ్మకు తొమ్మిది మంది ఎంపిటిసి సభ్యులు బలపరచగా చల్లా జ్యోతిపై ఆమె విజయాన్ని సాధించారు. ఎంపిపి పదవిని కైవసం చేసుకున్నారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఒంగోలు వాటర్ షెడ్ ఏపీడీ వండర్‌మెన్ గెలుపొందిన ఆళ్ల సుబ్బమ్మకు ఎంపిపిగా నియామక పత్రం అందజేశారు. ఓటమిని చవిచూసిన చల్లా జ్యోతి తనకు అన్యాయం జరిగిందని అంటూ రోదిస్తూ ఎంపీడీఓ కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ ఆమెను, ఆమె భర్త చల్లా చిన్న యల్లారెడ్డిని బుధవారం రాత్రి వైసీపీ క్రమశిక్షణ సంఘం పార్టీ నుండి సస్పెండ్ చేయడం గమనార్హం. ఆళ్ల సుబ్బమ్మ భర్త ఆళ్ల ఆంజనేయరెడ్డిపై పలు కేసులు నమోదు చేసి ఇటీవలనే అరెస్టు చేసి.. రిమాండ్‌కు పంపారు. ఆయన ఒంగోలు సబ్ జైలులో ఉన్నారు. ఈ క్రమంలో ఎంపిపి ఎన్నిక ప్రారంభమైన సమయం నుంచి ఆళ్ల సుబ్బమ్మను విజేతగా నిలిచి నియామక పత్రం అందుకునేంత వరకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కీలకంగా నిలిచారు. ఐదు మండలాల వైసీపీ శ్రేణులు త్రిపురాంతకంలోనే మకాం వేశారు.

ప్రవీణ్ పగడాల మృతిపై

నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సమాజానికి అనేక అనుమానాలు ఉన్నాయని, ప్రభుత్వ నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని పలువురు పాస్టర్లు కోరారు. ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా జెఎంబి చర్చి ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఒంగోలు చర్చి సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ ఆగస్టీన్, పాస్టర్ డి. ఆషేర్ పాల్ మాట్లాడుతూ ప్రముఖ అంతర్జాతీయ సువార్తికులు ప్రవీణ్ పగడాలను కోల్పోవటం విచారకరమన్నారు. కార్యక్రమంలో జెఎంబి చర్చి సెక్రటరీ డి.జాన్ ఆశీర్వాదం, కోశాదికారి సత్య కుమారి గ్లాడిస్టన్ పాల్గొన్నారు.

ప్రవీణ్ పగడాల ఆకస్మిక మరణం దురదృష్టకరం

ఒంగోలు, చర్చి సెంటర్‌లో మానవహారం

ప్రముఖ అంతర్జాతీయ సువార్తికులు ప్రవీణ్ పగడాల ఆకస్మిక మరణం దురదష్టకరమని, మరణ వార్త తమను దిగ్భ్రాంతికి గురి చేసిందని ఒంగోలు జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి ప్రధాన కార్యదర్శి యాదాల రాజశేఖర్ తెలిపారు. గురువారం చర్చి ప్రాంగణంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల తనకు ఉన్న ఇద్దరు కుమార్తెలతో పాటు మరో 12 మందిని దత్తత తీసుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారన్నారు. ఆయన మరణంపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా నిజాయితీతో విచారణ జరిపి దోషులను శిక్షించాలని, కుటుంబానికి న్యాయం, రక్షణ కల్పించవలసిందిగా కోరారు. సమావేశంలో చర్చి కోశాధికారి జగ్జీవన్‌రావు, కమిటీ సభ్యులు హెరాల్డ్ మోజెస్ పాల్గొన్నారు.

బాలల బాల్యాన్ని

బంగారం చేయటమే లక్ష్యం

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలన, బాలల బాల్యాన్ని బంగారం చేయడమే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లాలో వినూత్నంగా చేపట్టిన బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాలల వనరుల కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను కలెక్టర్ తిలకించారు. బాలల వనరుల కేంద్రంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన బంగారు బాల్యం కార్యక్రమానికి స్కోచ్ అవార్డు రావడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ఒంగోలు, కనిగిరి ఆర్‌డిఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల, వికలాంగుల సంక్షేమం శాఖ ఏడీ అర్చన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాలల వనరుల కేంద్రంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా

సిఎం పర్యటన పనులు వేగవంతం

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-చినగంజాం, బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 1వ తేదీన పాల్గొనే పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడానికి అవసరమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గురువారం చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్.పి తుషార్ డూడి సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్.పి తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు ఇవ్వండి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రుణాలు మంజూరు చేయడంలో కేవలం లక్ష్యాలకే పరిమితం కాకుండా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన అందరికి రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. 2024-25 సంవత్సరంలో మూడో త్రైమాసానికి సంబంధించిన రుణ పంపిణీపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పశుపోషణ, మత్స్య, వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు ఎక్కువగా అవకాశాలు ఉండటంతో విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌డిఎం రమేష్, ఆర్‌బిఐ ఎఫ్ఐడిడి రోహిత్ అగర్వాల్, నాబార్డు డిడిఎం రవి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బేబీ రాణి, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.

డిఆర్‌డిఎ పీడీగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్‌గా కె శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిశారు.